# తెలంగాణాలో కృష్-ఈ కేంద్రాలను ప్రారంభించిన మహీంద్రా

- మహీంద్రా యొక్క నూతన ఫార్మింగ్ యాజ్ ఏ సర్వీస్ (ఫాస్)వ్యాపారంలో భాగంగా భారతీయ వ్యవసాయ రంగంలో డిజిటల్ యుగాన్ని కృష్-ఈతో ఆరంభించింది.
- రైతులకు విస్తృతస్థాయిలో సాంకేతికాధారిత సేవలను పంటలు మరియు పంట జీవిత కాలంలో వివిధ దశల కోసం అనుకూలీకరించింది.
- ఆగ్రోనమీ, యాంత్రీకరణ మరియు డిజిటైజేషన్ పై ఆధారపడటం ద్వారా ఎకరా భూమికి రైతులకు వచ్చే ఆదాయం వృద్ధి చేయనుంది
- తెలంగాణాలో మొదటి సెట్ కృష్-ఈ కేంద్రాల ఏర్పాటు. వీటి ద్వారా ఆగ్రోనమీ, యంత్రపరికరాల అద్దె మరియు డిజిటైజేషన్ సేవలను అందించనున్నారు. వీటికి మూడు ఫార్మర్ ఫేసింగ్ యాప్స్ అయినటువంటి కృష్-ఈ, కృష్-ఈ రెంటల్ మరియు కృష్-ఈ నిదాన్‌లు మద్దతునందిస్తాయి

హైదరాబాద్, అక్టోబర్ 27,2020 ః యుఎస్‌డీ 19.4 బిలియన్ డాలర్ల మహీంద్రా గ్రూప్‌లో భాగమైన మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ యొక్క ఫార్మ్ ఎక్విప్‌మెంట్ సెక్టార్ (ఎఫ్ఈఎస్) నేడు తెలంగాణా రాష్ట్రంలోని మహబూబ్‌నగర్, మిర్యాలగూడ మరియు కామారెడ్డి లలో కృష్-ఈ కేంద్రాలను మహీంద్రా యొక్క నూతన ఫార్మింగ్ యాజ్ ఏ సర్వీస్ వ్యాపారంలో భాగంగా ప్రారంభించింది.

'ఎక్స్‌పెర్ట్ టెక్నిక్, నయే ఉపాయ్.పరిణామ్ దిఖాయే' అనే ట్యాగ్‌లైన్ తో వస్తున్న కృష్-ఈ వ్యాపార విభాగం ద్వారా సాంకేతికాధారిత సేవలను అందిస్తుంది. ఇవి ప్రగతిశీలంగా ఉండటంతో పాటుగా అందుబాటు ధరలలో ఉండి రైతులకు అనుకూలంగా ఉంటాయి. మొత్తం పంట కాలంలో డిజిటల్ ఆధారిత సేవలను అందించడం ద్వారా రైతు ఆదాయం వృద్ధి చేయడాన్ని కృష్-ఈ లక్ష్యంగా చేసుకుంది.

దీనిలో అగ్రోనమీ సలహాలు, అత్యాధునిక వ్యవసాయ పనిముట్లను అద్దెకు పొందడం మరియు నూతన తరపు ఖచ్చితమైన వ్యవసాయ పరిష్కారాలు వంటివన్నీ కూడా మొత్తంమ్మీద వ్యవసాయ ఖర్చులను తగ్గించడంపై దృష్టి కేంద్రీకరించడంతో పాటుగా వ్యవసాయ దిగుబడి మెరుగుపరచడం మరియు తద్వారా రైతు ఆదాయం వృద్ధి చేయడంపై దృష్టి కేంద్రీకరించాయి.

తెలంగాణాతో పాటుగా దశల వారీగా ఈ తరహా కేంద్రాలను ఇతర రాష్ట్రాలలో కూడా ప్రారంభిస్తారు. ఓమ్నీ ఛానెల్ విధానంతో, కృష్-ఈ రైతులు వ్యక్తిగతీకరించిన సేవలను తమ పంటపొలాల వద్ద, కృష్-ఈ కేంద్రాల వద్ద కృష్-ఈ సూట్ డిజిటల్ యాప్స్ ద్వారా మరియు కృష్-ఈ సహాయక్స్‌ను చేరుకునేందుకు తోడ్పడే కాల్ సెంటర్ ద్వారా పొందవచ్చు.

ఈ చారిత్రాత్మక ప్రారంభం గురించి హేమంత్ సిక్కా- అధ్యక్షులు, ఫార్మ్ ఎక్విప్‌మెంట్ సెక్టార్ (ఎఫ్ఈఎస్), ఎం అండ్ ఎం లిమిటెడ్ మాట్లాడుతూ ''భారతదేశంలో ఇప్పటికే వ్యవసాయ రంగంలో పెట్టుబడులు మరియు సాంకేతిక ఆవిష్కరణలు కారణంగా దిగబడుల స్థాయి పెరిగినప్పటికీ, ఉత్పాదకత మరియు వ్యవసాయ ఆదాయం మరింతగా వృద్ధి చెందేందుకు మరింత అవకాశం ఉంది. మహీంద్రా వద్ద, మేము వ్యవసాయం చేసే విధానంలో మార్పు తీసుకువచ్చేందుకు మా పాత్ర పోషించాలనుకుంటున్నాం. రైతు ఆదాయం వృద్ధి చేయడం మా ప్రధాన లక్ష్యమైనప్పటికీసరసమైన ధరలలో భారతీయ రైతులకు సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావడం తద్వారా వారు ఎదిగేందుకు తోడ్పడటం మా లక్ష్యం'' అని అన్నారు.

శ్రీ సిక్కా మరింతగా మాట్లాడుతూ ''మహీంద్రా గ్రూప్ యొక్క 75 వ వార్షికోత్సవ వేళ కృష్-ఈ కేంద్రాలను తెలంగాణాలో ఆరంభించడం పట్ల మేము చాలా సంతోషంగా ఉన్నాము. సృజనాత్మక నూతన వ్యాపారం కృష్-ఈ. భారతదేశంలో నూతన డిజిటల్ యుగాన్ని ఆరంభించాలనే లక్ష్యంతో ప్రారంభించిన వ్యాపార విభాగం ఇది. ఏఐ, ఐఓటీ మరియు అందుబాటు ధరలలో ప్రాప్యత కలిగిన డిజిటల్ పరిష్కారాలను అందించడం ద్వారా మరింత ప్రభావవంతమైన వ్యవసాయ సాంకేతికతలను స్వీకరించేలా చేసి రైతులకు మరింత దిగుబడి, లాభదాయకతను అందించడం ద్వారా రైతుల జీవితాలలో సమూలమైన మార్పు తీసుకురావడం లక్ష్యంగా చేసుకుంది. కృష్-ఈ ద్వారా రైతులతో మరింత లోతుగా బంధాన్ని ఏర్పరుచుకుంటూనే బలీయమైన బంధాలను సృష్టిస్తుంది'' అని అన్నారు.

రమేష్ రామచంద్రన్ – సీనియర్ వైస్ ప్రెసిడెంట్, ఎఫ్ఈఎస్ స్ట్రాటజీ అండ్ ఫాస్, ఎం అండ్ ఎం లిమిటెడ్ మాట్లాడుతూ ''ఆగ్రోనమీ, యాంత్రీకరణ, డిజిటైజేషన్‌ను మిళితం చేసే తమ సేవల ద్వారా కృష్-ఈ ఇప్పటికే తమ సేవల ద్వారా వ్యవసాయ దిగుబడులలో స్పష్టంగా తేడాను చూపుతోంది. కృష్-ఈ ద్వారా ఇప్పటికే మేము ఒక లక్ష మందికి పైగా రైతులపై ప్రభావాన్ని వ్యవసాయ సాగు ఖర్చులు, పంట ఆరోగ్యం, ఉత్పాదకత పరంగా తీసుకువచ్చాం. కృష్-ఈ ప్రస్తుతం 1000 డెమో ప్లాట్స్ కలిగి ఉంది. దీనిలో భాగంగా తాము రైతులతో కలిసి పనిచేయడంతో పాటుగా ఆగ్రోనమీ ఇన్‌పుట్స్ మరియు అత్యాధునిక యాంత్రీకరణ పరిష్కారాల సమ్మేళనంతో కనిపించే ప్రభావం కలిగిస్తున్నాము. కృష్-ఈ ద్వారా మేము చాంఫియన్ రైతులతో కూడిన దేశాన్ని సృష్టించనున్నాం'' అని అన్నారు.

*వ్యవసాయ రంగంలో డిజిటల్ యుగం ఆరంభం*

ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ), ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ)పై కృష్-ఈ ఆధారపడటంతో పాటుగా వ్యవసాయ పర్యావరణ వ్యవస్థకు ప్రయోజనం కలిగిస్తుంది మరియు రైతులకు సూక్ష్మ వ్యవసాయ శక్తినీ అందుబాటులో తీసుకువస్తుంది. దీనికోసం ఎం అండ్ ఎం వ్యూహాత్మక పెట్టుబడులను అంతర్జాతీయంగా

చేసింది. వీటిలో రెస్సన్ – కెనడియన్ ప్రిడెక్టివ్ ఎనలిటిక్స్ కంపెనీ; గమాయా – స్విస్ హైపర్‌స్పెక్ట్రల్ ఇమేజ్ ఎనలిటిక్స్ కంపెనీ మరియు కార్నాట్ – భారతీయ ఏఐ అనుసంధానిత అగ్రి ఐఓటీ కంపెనీ వంటివి ఉన్నాయి.

కృష్–ఈ సూక్ష్మ వ్యవసాయ పరిష్కారాలు విభిన్నమైన సెన్సార్లు మరియు కెమెరాలను వ్యవసాయం, డ్రోన్స్, శాటిలైట్లు మరియు వ్యవసాయ యంత్రసామాగ్రిపై వినియోగించడంతో పాటుగా భూమి, పంట, మెషీన్ డాటా సేకరిస్తుంది. ఏఐ అల్గారిథమ్స్ ఈ డాటాను వినియోగదారులకు అనుకూలమైన మరియు ఫీల్డ్ మ్యాప్‌ల ద్వారా వినియోగించుకుని రైతులు మరియు అగ్రోనామిస్ట్‌లు వైవిధ్యమైన వ్యవసాయ కార్యకలాపాలను తెలివైన మెషీన్స్ వినియోగించి చేసేలా చేస్తుంది. ఈ తరహా కార్యకలాపాలు ఇప్పటికే బంగాళాదుంప, ద్రాక్ష, చెరకు రైతులకు తోడ్పడటంతో పాటుగా సాగు ఖర్చు తగ్గించి వారి దిగుబడిని సైతం వృద్ధి చేస్తుంది.

కృష్–ఈ ఇప్పుడు మూడు యాప్‌లను ఆవిష్కరించింది. ఇవి సలహా మరియు అద్దె సేవలను వైవిధ్యమైన మరియు రైతు దృష్టి కేంద్రీకరించిన విధానంలో అందిస్తుంది. సలహా సేవలు నిర్ధిష్టమైన పంటకు తగినట్లుగా ఉంటాయి. కస్టమైజ్డ్ మరియు డైనమిక్ క్రాప్ క్యాలెండర్ మరియు వాస్తవ సమయంలో కనుగొనడం, క్రిమిసంహారక, పంటతెగుళ్లకు తగిన నివారణలు అందించడం సైతం ఉంటాయి.

ఈ రెంటల్ యాప్ ఏఐ శక్తితో కూడిన ఐఓటీ కిట్‌పై ఆధారపడుతుంది. ఇది యంత్రసామాగ్రిని మరియు చేసినపనిని ట్రాక్ చేస్తుంది. యంత్ర పరికరాల సముదాయంతో రెంటల్ ఎంటర్‌ప్రెన్యూర్స్‌ను లక్ష్యంగా చేసుకుని ప్లగ్ అండ్ ప్లే రీతిలో కిట్‌ను డిజైన్ చేసింది. ఇది ఉపయోగించడానికి అత్యంత సహజమైనది మరియు సరసమైనది. ఇప్పటికే 2వేలమందికి పైగా రెంటల్ ఎంటర్‌ప్రెన్యూర్స్ దీనిని వినియోగిస్తున్నారు. ఈ కిట్ ద్వారా రెంటల్ కార్యకలాపాల లాభదాయకత, సమర్ధత వృద్ధి చేస్తుంది.

ఈ మూడు యాప్‌లూగుగూల్ ప్లే స్టోర్‌పై కృష్–ఈ (*Krish-e*), కృష్–ఈ రెంటల్(*Krish-e Rental*) మరియు కృష్–ఈ నిదాన్(*Krish-e Nidaan*)గా లభిస్తాయి.

**Media contact information**
Mohan Nair
Vice President (Communications)
Mahindra & Mahindra Ltd.
Landline – + 91 22 28468510
Email – nair.mohan@mahindra.com